క్లుప్తంగా

క్షీరాభిషేకం



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయినిపహాడ్‌లో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాట్లాడారు. తిమ్మరాయినిపహాడ్ గ్రామ క్రాస్ రోడ్డు నుంచి చంద్రుతండా వరకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఏటుకూరి బాలజోజి, నాయకులు నాగోతు గోపయ్య, పూదోట శౌరిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



దుగ్గొండి : జాతీయ మానవ హక్కుల కమిషన్ మండల అధ్యక్షుడిగా మండలంలోని పొనకల్‌కు చెందిన బొమ్మగాని వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య, జిల్లా అధ్యక్షుడు రాంబాబు, గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి రమేశ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కిశోర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని కొమ్ముతండాకు చెందిన భూక్యా విజయ్‌కు మంజూరైన రూ.22 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అతడికి ఎల్లాయగూడెం మాజీ ఎంపీటీసీ భూక్య రమాబాయి మైబూసింగ్ మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం రమాబాయి మైబూసింగ్ మాట్లాడారు. ఎమ్మెల్యే సహకారంతో చెక్కు మంజూరైందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వస్రామ్ నాయక్, జయ, బాబు, కృష్ణారెడ్డి, భద్రమ్మ, శారద, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని పర్వతగిరి, కల్లెడ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే నాగరాజు చొరవతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కూసం రాంచందర్, కల్లెడ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముదురుకోళ్ల రమేశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వర్ధన్నపేట : ఈనెల 24న హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్న సభ వాల్ పోస్టర్లను ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఆవిష్కరించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 24న తలపెట్టిన సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు ఆరెల్లి రవి, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు చిర్ర సూరి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు జక్కి శ్రీకాంత్, ఆర్‌ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, పీడీఎం జిల్లా అధ్యక్షుడు గుడికందుల క్రాంతి, సీఎల్‌సీ జిల్లా నాయకుడు కాంపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు 'స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు' అంశంపై టా కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలను ఎంపిక చేశారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను లోకేశ్, దీపిక, నాగశ్రీ, జూనియర్స్ విభాగంలో శ్రీనిధి, సంజన, తనయ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు టాటా కన్సల్టెన్సీ ప్రతినిధి ప్రియాంక, హెచ్‌ఎం ఎలగొండ రామస్వామి బహుమతులు అందజేసి అభినందించారు.

నేడు వాహనాల వేలం

నర్సంపేట రూరల్ : నర్సంపేట ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను నేడు (బుధవారం) వేలం వేస్తామని ఆ శాఖ సీఐ నరేశ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆధార్ జిరాక్స్‌తో ఉదయం 9 గంటలకు కార్యాలయానికి హాజరు కావాలని కోరారు.

పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- పేరుకుపోతున్న చెత్తాచెదారం
- కంపు కొడుతున్న సైడ్‌కాల్వలు

దుగ్గొండి : మండలంలోని పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. సైడ్ కాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు కుడుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అన్ని గ్రామాల్లోనూ పారిశుద్ధ్య పనులు చేపడుతున్న దాఖలాల్లేవని తెలుస్తోంది. వర్షాకాలం నేపథ్యంలో బ్లీచింగ్ సైతం చేయకపోవడంతో విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటి గుంటల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయడం లేదు. డీజిల్ లేదనే సాకుతో చెత్త సేకరణ నిలిచింది. ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించడం



వెంకటాపురం బీసీ కాలనీ సైడ్‌కాల్వలో మురుగు

లేదన్న విమర్శలున్నాయి. వెంకటాపురంలోని బీసీ కాలనీ, పొగాకు వాడల్లో సైడ్‌కాల్వలు కంపు కొడుతున్నాయి. నాచినపల్లిలో గిర్నిబావి–పొనకల్ రహదారిలోని రామాలయం ఆర్చీ వద్ద రెండు చోట్ల వర్షపు నీరు నిలిచి చెరువును తలపిస్తున్న దుస్థితి కనపడుతోంది. యాదవ వీధి రోడ్లు సైతం వర్షపు



నాచినపల్లిలో చెరువును తలపిస్తున్న రహదారి

నీటితో మునిగిపోయాయి. సైడ్ కాల్వలు సరైన రీతిలో లేకపోవడంతో ప్రధాన రహదారి డ్రైనేజీని తలపిస్తోంది. పీజీతండాలో అంతర్గత రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దుగ్గొండిలో సైడ్‌కాల్వలు నిండిపోయి మురుగునీరు తాగునీటిలో కలుస్తున్నాయి.

బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు



సుమారు 18 నెలలుగా గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్త కనపడుతోంది. గ్రామాన్ని ప్రత్యేక అధికారులు సందర్శించిన దాఖలాల్లేవు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే నిధులు లేవంటున్నారు.

\- గోర్కటి రాజ్‌కుమార్, వెంకటాపురం

నిధులు విడుదల చేయాలి



గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలైనప్పటి నుంచి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. చెత్తాచెదారం, బురద, దోమలతో సహవాసం చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి సమస్యలు పరిష్కరించాలి.

\- నునావత్ రమేశ్, పీజీతండా

ఉన్నతాధికారులకు నివేదించాం



గ్రామ పంచాయతీలకు 18 నెలలుగా నిధులు విడుదల కాలేదు. చిన్న గ్రామాల్లో బ్లీచింగ్ ఫౌడర్ లేదు. ఒక్కో బ్యాగు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి చల్లాని పంచాయతీ కార్యదర్శులకు సూచించాము. అధికారులకు ఇండెంట్ పెట్టాము. పారిశుద్ధ్య పనులు చేపడతాము.

\- మోడెం శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఖానాపురం: కండువాలు కప్పుతున్న నాయకులు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి

ఖానాపురం : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ల జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు కోరారు. మండలంలోని పెద్దమ్మగడ్డ తండాకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో మంగళవారం చేరగా వారికి జగన్‌మోహన్‌రెడ్డి, హరిబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, నాయకులు వీరమనేని సాగర్‌రావు, రాంబాబు, దేవినేని గోఖ గోపాల్‌రావు, పల్నాటి శ్రీను, కృష్ణమూర్తి, సారయ్య, యాకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరి : మాట్లాడుతున్న అనిల్‌రావు

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

పర్వతగిరి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు అభివృద్ధి చెందుతారని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు తెలిపారు. మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామానికి చెందిన భూక్య భాస్కర్, తదితరులు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారికి అనిల్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎన్నికల హామీల అమలుకు కార్యాచరణ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు బందెల వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కత్తుల వెంకటేశ్వర్లు, పర్వతగిరి పట్టణ కమిటీ అధ్యక్షుడు కూసం రాంచందర్, నాయకులు శ్రీశైలం, కొమురయ్య, స్వామి, సంతు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించండి

- బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సారంగపాణి

సంగెం : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి కోరారు. మండలంలోని ఎల్గూర్ రంగంపేట, నర్సానగర్, బీకోజీనాయక్ తండా, ఎల్గూర్ స్టేషన్, కృష్ణానగర్, చింతలపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశాలకు ఆయన హాజరై మాట్లాడారు. యూరియా కోసం నెల రోజులుగా రైతులు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రతిపాదనతో బీసీల నడుమ చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను



సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి

వివరిస్తూ స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగాలని సూచించారు. సమావేశాల్లో పార్టీ రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మల్లయ్య, కుమారస్వామి, గోవర్ధన్, మన్సూర్ అలీ, బాలకృష్ణ, జున్న రాజు, పురుషోత్తం, శంకర్, రమేశ్ బాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

- పీఆర్టీయూ అధ్యక్షుడు ప్రతాప్‌సింగ్

నెక్కొండ : సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మాలోతు ప్రతాప్‌సింగ్ కోరారు. స్థానిక హైస్కూల్‌లో ధర్నా వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం కొనసాగింపు కోసం ఉద్యమాలు తప్పవన్నారు. పెండింగ్ బిల్లులు, జీపీఎఫ్ బకాయిలు విడుదల చేయడంతోపాటు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్య



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రతాప్, నాయకులు

క్షుడు శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మండల అసోసియేట్ అధ్యక్షుడు ఐలయ్య, కార్యదర్శి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు రంగారావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, ఇక్బాల్, రమేశ్, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్, వినయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, నర్సయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళల రక్షణే లక్ష్యం



ఖానాపురం : బాధిత మహిళల రక్షణే సఖి కేంద్రాల లక్ష్యమని కేస్ వర్కర్ స్వప్న తెలిపారు. మండలంలోని బుధరావుపేట, రాగోపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశాల్లో ఆమె కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మహిళల భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి కేంద్రాలు ఏర్పాటు చేసి ఉచితంగా కౌన్సెలింగ్, న్యాయ, వసతి, తదితర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గృహహింస, ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు సహాయం కోసం డయల్ 181కు ఫోన్ చేయాలని సూచించారు. సమావేశంలో సఖి కేంద్ర ఉద్యోగి హర్షిత, మహిళా సంఘాల సభ్యులు నూరున్నీసా, లత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు



గీసుకొండ: మండల కేంద్రంలో నాయకులు, అభిమానులు మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ నాయకుడు వీరగోని రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి అన్నదానం చేయగా రడం భరత్ ఆధ్వర్యంలో ఊకల్ క్రాస్ రోడ్డులో రక్తదాన శిబిరం నిర్వహించారు. రేవంత్ క్రియేటివ్ కాన్సెప్ట్స్ సహకారంతో సుమారు 120 మంది రక్తదానం చేశారు. కోటగండి కోట మైసమ్మ ఆలయం వద్ద కొండా అభిమాని బండి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ధర్మారం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు గోపాల్ నవీన్‌రాజ్ షూ పంపిణీ చేశారు. కొనాయమాకులలో డోలె రాధాబాయి చిన్ని దంపతులు పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

రేషన్ కార్డుల పంపిణీ



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని ఖాదర్‌పేటకు చెందిన పలువురికి మంజూరైన రేషన్‌కార్డులను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గూడ మహేందర్ మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలో 40 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పెండ్లి రాజేందర్, కూస సుదర్శన్, చాపల మధూకర్, ఉప్పుల దేవేందర్, కూస కరుణాకర్, మేడిద అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల తరలింపులో జాగ్రత్తలు పాటించాలి



వర్ధన్నపేట : వినాయక విగ్రహాల తరలింపులో జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ డీఈ భిక్షపతి కోరారు. పట్టణంలోని వినాయక విగ్రహాల తయారీ కేంద్రాన్ని అధికారులతో కలిసి మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఉత్సవ కమిటీల సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. విగ్రహాలు విద్యుత్ వైర్లకు తగలకుండా చూసుకోవాలని చెప్పారు.

డీజే బాక్స్‌ల బహూకరణ

రాయపర్తి : గణేశ్ ఉత్సవాల సందర్భంగా మండలంలోని మైలారం గ్రామానికి చెందిన యువకులకు ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రెండు డీజే బాక్స్‌లు, ఆంప్లిఫయర్, మౌత్‌లు బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు మధూకర్‌రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీమాతో కుటుంబానికి ధీమా



సంగెం : బీమా చేయించుకుంటే ధీమా ఉంటుందని ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత) సంఘం అధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి తెలిపారు. మండలంలోని కుంటపల్లిలో సంఘం సభ్యులు జున్న రమేశ్, రాజేందర్, గొడుగు హనుమంతు, నాగేశ్వర ప్రసాద్, రావుల వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా నామినీలకు మంగళవారం ఆయన బీమా, క్లెయిములు, బోనస్, పొదుపు డబ్బు అందజేశారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మొగిలి, ప్రకాశ్, చంద్రకాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి



ఖానాపురం : మండలంలోని కొడ్తిమాటుతండాకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త భాన్య (70) అనారోగ్యంతో మృతి చెందగా అతడి మృతదేహానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, నాయకులు ప్రవీణ్, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



నర్సంపేట : కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

నర్సంపేట/ఖానాపురం/రాయపర్తి : నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, రాయపర్తి మండలాల్లో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేశారు. జెండాలు ఎగరేశారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దుర్గేశ్ గౌడ్, మండల అధ్యక్షులు కార్తీక్, తడుగుల స్వామి, పోగులకొండ అశోక్, తదితరులు మాట్లాడారు. ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు దొంతి సంతోశ్, తక్కళ్లపల్లి సోమేశ్వర్, కుసుమ శంకర్, తడక రాజు, శ్రీనివాస్, పుట్ట రాజు, కుమార్, కిరణ్, రవి, శ్యామ్, వెంకటేశ్, బూర్గు నవీన్, బొమ్మెర నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

- నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్

నెక్కొండ : విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రాధాన్యత ఇస్తోందని నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్‌లో 'కిశోర రక్ష' కార్యక్రమంలో భాగంగా స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం, అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని చెప్పారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడు తీసుకోవడం మంచిదని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్

అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు సుమన్, స్వర్ణలత, భవిత, మౌనిక, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో విద్యార్థి దశ కీలకం



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏసీపీ నర్సయ్య

- ఏసీపీ అంబటి నర్సయ్య

వర్ధన్నపేట : జీవితంలో విద్యార్థి దశ కీలకమని స్థానిక ఏసీపీ అంబటి నర్సయ్య స్పష్టం చేశారు. పట్టణంలోని మున్సిపల్ ఆడిటోరియంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ఏసీపీ హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకునే దిశగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేయాలని చెప్పారు. గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్, తదితరాలకు దూరంగా ఉండడంతో అలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం పోలీసులకు అందించి సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు, డయల్ 100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తదితరాలపై వివరించారు. అనంతరం గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్, ఎస్సై రాజు, పోలీస్ జాగృతి కళా బృందం ఇన్‌చార్జ్ నాగమణి, సభ్యులు విలియమ్స్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం కమిటీల ఎన్నిక

నర్సంపేట : స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, యువజన, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీలతోపాటు వాసవి ఫ్రెండ్స్ సర్కిల్, వాసవీ మహిళా విభాగ్ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీను, జిల్లా కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు వంగేటి అశోక్‌కుమార్, సలహాదార్లు అంజయ్య, దుబ్బ రమేశ్, స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం నరేందర్, రీజియన్ చైర్మన్ దొడ్డ రవీందర్ పాల్గొని కమిటీలను ప్రకటించారు. సంఘం మండల అధ్యక్షుడిగా శింగిరికొండ మాధవశంకర్, కార్యదర్శిగా పబ్బా రమేశ్, కోశాధికారిగా తోట బాలభాస్కర్, పట్టణ కమిటీ అధ్యక్షుడిగా వంగేటి గోవర్ధన్, కార్యదర్శిగా వేముల శ్రీను, కోశాధికారిగా బ్రాహ్మణపల్లి సుమన్, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా చకిలం కృష్ణమూర్తి, కార్యదర్శిగా గర్రెపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా మద్దెనపల్లి ఉపేందర్, యువజన కమిటీ



అధ్యక్ష, కార్యదర్శులను సత్కరిస్తున్న అతిథులు

అధ్యక్షుడిగా శ్రీరాం కిరణ్, కార్యదర్శిగా పాత శ్యాం ప్రసాద్, కోశాధికారిగా మల్యాల ప్రవీణ్‌కుమార్, వాసవీ ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ అధ్యక్షుడిగా రాయపూడి హరికృష్ణ, కార్యదర్శిగా మంచినీళ్ల నాగరాజు, కోశాధికారిగా చకిలం శ్రీకాంత్, వాసవీ మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా శింగిరికొండ రజని, కార్యదర్శిగా చందా స్రవంతి, కోశాధికారిగా ఇమ్మడి పద్మ, తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం కమిటీల బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అతిథులు మాట్లాడారు. ఆర్యవైశ్యులు సామాజిక స్ఫూర్తితో సేవలు అందించాలని ఆకాంక్షించారు.

స్వేరో మండల కమిటీ ఎన్నిక

పర్వతగిరి : స్వేరోస్ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్ ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎద్దు రాహుల్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ జీవన్, అధికార ప్రతినిధిగా జిల్లా అనిల్, ప్రధాన సలహాదారుగా వర్కాల రాజు, ఉపాధ్యక్షులుగా సంతోశ్, గౌతమ్, సహాయ కార్యదర్శులుగా నవీన్, జైపాల్, ప్రచార కార్యదర్శులుగా వినోద్, విజయ్, ట్రెజరర్లుగా కందికట్ల ఆకాశ్, సతీశ్, సభ్యులుగా గణేశ్, నరేశ్, బి.రమేశ్, అల్తాఫ్, అభిషేక్, అజయ్, విక్రమ్ ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం ప్రవీణ్, జయరాజ్ మాట్లాడారు. జ్ఞాన సమాజ నిర్మాణం కోసం స్వేరోస్ నెట్‌వర్క్ పని చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక, విద్యా చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి యాకయ్య, బానోతు రమేశ్, ధినేశ్, కాసర్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకోవాలి

ఖానాపురం : హెచ్‌ఐవీపై అవగాహన పెంచుకోవాలని లింక్ వర్కర్ మంజుల కోరారు. మండలంలోని బుధరావుపేట మోడల్ పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఐవీపై మంగళవారం ఆమె అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ అంటువ్యాధి కాదన్నారు. రక్షణ లేని శృంగారం, పరీక్షించని రక్తం ఎక్కించడం, శుద్ధి చేయని సిరంజిల వినియోగం వల్ల హెచ్‌ఐవీ సోకే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

పరామర్శ

సంగెం : మండల కేంద్రానికి చెందిన పులి వరమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు సోమవారం పరామర్శించారు. తొలుత వరమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు శ్రీనివాస్, మల్లయ్య, బాబు, బాలకృష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.